
# అలంపూర్ గడ్డ బీఆర్ఎస్‌కు అడ్డా



ఇటిక్యాలపాడులో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి

- హామీఇస్తున్నా.. ఆరునెలల్లో సాగునీరు అందిస్తా..
- ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి
- బీఆర్ఎస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం

ఉండవెల్లి, నవంబర్ 22 : అలం పూర్ గడ్డ బీఆర్ఎస్‌కు అడ్డాగా మారిం దని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. మండలం లోని తక్కశిల, ఇటిక్యాలపాడు, కంచుపాడు, ఉండవెల్లి గ్రామాల్లో నియోజక వర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రా మిరెడ్డి విస్తృతంగా పర్యటించి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు గెలుపునకు బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చల్లా కోసం గ్రామ పొలిమేరకు చేరుకుని మహిళ మంగళ హార తులతో స్వాగతం పలికారు. గ్రామ పుర వీధుల్లో ప్రచారం నిర్వహిస్తూ ప్రధానం కూడలిలో ఎమ్మెల్సీ చల్లా మాట్లాడుతూ గత పాల కుల నిర్లక్ష్యం వల్ల ఆర్డీఎస్ ఆగమైనది. బీఆర్ఎస్ అధికారం లోకి వచ్చిన ఆరు నెలల్లో ఆర్డీఎస్‌తో పాటు మల్లమ్మకుంట రిజయర్వార్ ద్వారా చివరి ఆయుకట్టు వరకు సాగునీటి అందిం చేందుకు సీఎం కేసీఆర్ సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. రైతులకు సాగు నీరు అందడం వల్ల పంటలు బాగా పండి ఆర్థికంగా బాగున్నప్పుడే కూలీ కుటుంబాలు, ఆ గ్రామం, నియోజక వర్గ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించే అవకాశం ఉన్నది. అందుకే తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఉచితంగా వ్యవసా యానికి 24 గంటల విద్యుత్ అందిస్తున్న దని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి విజయుడు అతిసాధారణ దళిత కుటుం బంలో పుట్టి 20ఏండ్లుగా రాజకీయాల్లో ఉండి ఏ పదవులు ఆశించకుండా నిస్వార్థంగా పని చేశాడు. తక్కశిల, ఉండవెల్లి, కంచుపాడు గ్రామాల్లో ఎమ్మెల్సీ చల్లాకు బీఆర్ఎస్ శ్రేణులు భారీగా స్వాగతం పలికారు. కళా కారులు ఆటపా టలతో సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరిస్తు నృత్యాలు చేశారు. కార్య క్రమంలో సర్పం చుల సంఘం మండల అధ్యక్షుడు లోకేశ్వర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ దేవన్న, ఎంపీటీసీలు రాజశేఖర్, సుంకన్న తదితరులు నాయకులు పాల్గొన్నారు.

**ఆదరించండి అభివృద్ధి చేస్తా : చల్లా**

మాన వపాడు,నవంబర్ 22 : నియో జక వర్గం అభివృద్ధి చెందాలంటే మరో సారి బీఆర్ఎస్‌కు ఓటు వేసి ఆదరిం చాలని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి అన్నారు. బుధ వారం మండలం లోని కలుకుంట్ల, మద్దూరు,ఏబూడిద పాడు గ్రామాల్లో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రా మిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఏ బూడిద పాడు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్సీకి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనం తరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.అనంతరం జరిగిన సమా వేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెటిం దని అన్నారు.

**సంక్షేమ పథకాలతో లబ్ధి**

అయిజ, నవంబర్ 22 : సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అందడంతో కోట్లాది కుటుంబాలకు లబ్ధి చేకూరిం దని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్సీ కాలనీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడి పక్షాన బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. బీఆర్ఎస్ పాలన లోనే అభివృద్ధి పరుగులు పెడుతుం దన్నారు. కార్య క్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌కే మద్దతు**

అలం పూర్, నవంబర్ 22 : తెలంగాణ మాదిగ పోరాట సమితి బీఆర్ఎస్‌కు మద్దతు ప్రకటిస్తూ టీఎస్ ఎమ్మార్పీస్ నాయకులు బుధవారం బల్గెర హుస్సేన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



ఉండవెల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

బీఆర్ఎస్ అభ్యర్థి విజయుడిని అధికమెజార్టీతో గెలిపిం చాలని, కారు గుర్తుకు ఓటెయ్యాలని వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆదుకున్నదన్నారు. కేసీఆర్ నాయకత్వాన్ని మూడో సారి కూడా ఎన్నుకో వాల న్నారు. కార్య క్రమంలో తాలుకా అధ్యక్షుడు రెడ్డిపోగు ప్రేమదాస్, మల్లెపోగు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నారాయణరెడ్డి, విక్రంసేనారెడ్డి, కాంతారెడ్డి, నరేం దర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు..

**హోరుగా ప్రచారం..**

ఇటిక్యాల, నవంబర్ 22 : మండలంలోని పెద్దదిన్నె గ్రామంలో బుధవారం సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామస్తులకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. బీఆర్ఎస్ మళ్లీ వస్తేనే నిరంతరం విద్యుత్, తాగునీరు ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు కొన సాగుతాయన్నారు. ఇతర పార్టీ వాళ్లు చెప్పే అసత్యపు మాటలు నమ్మొద్దన్నారు. కార్య క్రమంలో గ్రామం లోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**వడ్డేపల్లిలో..**

వడ్డేపల్లి, నవంబర్ 22 : మండలంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం హోరెత్తింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీని వాసులుగౌడ్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ పార్టీ స్టిక్కర్లను ఇండ్లలో పంపిణీ చేశారు. కేసీఆర్ పాలనలో పేదలకు పింఛన్లు రూ.2వేలకు పెరిగిందని రూ.3వేల నుంచి రూ.5 వేలకు పెరుగుతుం దని, రైతుబం ధుపెంచి, సన్నబియ్యం సరఫరా చేస్తారని, రేషన్ కార్డువున్న వారికి రూ.5లక్షల బీమా ఇస్తామని ప్రజలకు వివరిస్తూ ప్రచా రాన్ని కొనసా గిం చారు. గ్రామాల్లో, పట్టణాల్లో తాగునీరు కొలా యిలను కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిం దన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాధవి, భీమన్న, నర్సిం హులుగౌడ్, పెద్దతిమ్మప్ప, సుదర్శన్, కుమార్, బీచుపల్లి తదితరులు పాల్గొన్నారు.



అలంపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి విజయుడు

**కదిలిన గులాబీ దండు**

అలంపూర్,నవంబర్ 22 : ఎమ్మెల్యే ఎన్నికల సందర్భంగా కారు గుర్తు అభ్యర్థి విజయుడు ప్రచారం ముమ్మరం చేశారు. మున్సిపా లిటీలో కారు జోరు కొన సాగుతుంది. బుధవారం అలంపూరు మున్సిపాలిటీలో ఆయా వార్డుల్లో ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు ప్రచారం ప్రారంభిం చారు. పట్టణంలోని వార్డు కౌన్సిలర్లు,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు మద్దతు తెలుపుతూ ప్రచారంలో నడుం బిగించారు.ఇంటింటి ప్రచారంలో భాగంగా కర పత్రాలు పంచుతూ కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. కార్య క్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బుక్కాపురం శ్రీని వాసరెడ్డి, నరేం దర్‌రెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ వెంకటేశ్, వైస్ చైర్మన్ శేఖర్‌రెడ్డి,సరాయి నాగరాజు పాల్గొన్నారు.



అయిజ ఎస్సీకాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## మద్యం సీసాలు పట్టివేత

గద్వాల అర్బన్, నవంబర్ 22 : అక్ర మంగా మద్యం సీసాలు సరఫరా చేస్తున్న వ్యక్తిని మంగళవారం అర్ధరాత్రి ఆబ్కారీశాఖ ఎస్సై గోవర్ధన్ పట్టుకున్నారు. సీఐ గోపాల్ వివారల మేరకు... అ యిజ మండలం లోని అబ్కారీ శాఖ ఎసై గోవర్ధన్ ఆయా ప్రాంతాల్లో రూట్ వాచ్ నిర్వహిం చారు. ఈ క్రమంలో గట్టు ప్రాంతానికి చెందిన కుర్వ నర్సింహులు ద్విచక్ర వాహనంపై 2 కాటన్‌లపైగా మద్యం సీసాలను తరలిస్తు పట్టుబడ్డాడు. ద్విచక్ర వాహనం సీజ్ చేసినట్లు తెలిపారు. అనం తరం వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## మధ్యాహ్న భోజనం తనిఖీ

మల్దకల్, నవంబర్ 22 : మండల కేంద్రం లోని జెడ్పీ ఉన్నత పాఠశాలను బుధవారం జెడ్పీ డిప్యూటీ సీఈవో ముసా యిదాబేగం ఆకస్మిక తనిఖీ నిర్వహిం చారు. అనంతరం బాలల దినోత్సవం పురస్కరిం చుకొని విద్యార్థులకు పలు రకాలు ఆటపో టీలను నిర్వహిం చారు. అనం తరం జెడ్పీ పాఠశాలలో జిల్లా సంక్షేమా ధికారిణి ముసా యిదా బేగం సమస్యలు ఉంటే వెంటనే 1098కు లేదా 100కు ఫోన్ చేయాలని సూచిం చారు.

## యాసిడ్ తాగి వ్యక్తి ఆత్మహత్య

ఉండవెల్లి, నవంబర్ 22 : యాసిడ్‌తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం చోటు చేసుకున్నది. హెడ్‌కానిస్టేబుల్ ప్రసాద్ తెలిపిన వి వరాలు మండలం లోని కలుగోట్ల గ్రామానికి చెం దిన గోవిం దయ్యఆచారి (68) మూడు సంవత్సరాల నుంచి అనా రోగ్యంతో బాధప డుతు న్నాడు. ఎన్ని మందులు వాడిన తగ్గక పోవడంతో సోమవారం రోజు యాసిడ్ తాగి అత్మహత్యా యత్నం చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు గమనించి క ర్నూల్ దవా ఖానకు తర లిం చారు. చికిత్స పొం దుతూ గురువారం మృతి చెందాడు. భార్య వడ్ల జయమ్మ ఇచ్చిన ఫిర్యా దుమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విద్యార్థి అదృశ్యం

ఎర్రవల్లి చౌరస్తా, నవంబర్ 22 : విద్యార్థి అ దృశ్యమైన ఘటన మండలం లోని చోటుచేసుకున్నది. ఎస్సై అశో క్‌బాబు కథనం మేరకు నాగర్‌కర్నూల్‌కు చెందిన వెంకటేశ్(18) బీచుపల్లి గురు కుల పాఠశాలలో బైపీసీ మొదటిసం వత్సరం చదువుతున్నడు. మంగళవారం రోజు తెల్లవారు జామున ఉపా ధ్యాయులు ప్రతిరో జులాగే విద్యార్థుల అటెండెన్స్ తీసుకుంటున్న సమయంలో వెంకటేశ్ హాజరు కాలేదు,అనం తరం ఉపా ధ్యాయులు కు టుం బసభ్యులతో ఆర తీయగా ఎటువంటి ఆచూకి తెలియ లేదు. ఎంతకితిరిగి రాక పోవడంతో బుదవారం రోజు తం డ్రిరాములు ఫిర్యాదు మేరకు కేసు నమో దుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పకడ్బందీగా అమలు చేయాలి

గద్వాల, నవంబర్ 22 : అసెంబ్లీ ఎన్నికలు స జావుగా నిర్వహిం చేదకు ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు చేసుకో వాలని ఎన్నికల నియమ నిబం ధులు ప్రతిఒక్కరు పాటించేలా చర్యలు తీ సుకో వాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల అధికారి నితీష్‌వ్యాస్ జిల్లా ఎన్నికల అధికారులు కలెక్టర్లను ఆ దేశించారు. బుధవారం ఢిల్లీ నుంచి ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారలుతో వీడియో సమావేశం నిర్వహిం చారు. జిల్లా ఐడీవోసీ కార్యాలయం నుంచి కలెక్టర్ వల్లూరు క్రాంతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటర్‌గుర్తింపు కార్డుల,సమాచార స్లిప్‌ల పంపిణీ, బ్యాలెట్ పత్రాల ముద్రణ, ఈవీఎం యంత్రాల కమిషనింగ్, ఇంటి నుంచి ఓటు సేకరణ, పోలింగ్ సిబ్బందికి శిక్షణ, డిస్ట్రిబ్యూ షన్‌కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై సీనియర్ డిప్యూటీ ఎన్నికల అధికారి కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. జిల్లాలో పోలింగ్ రోజు మైకోఅబ్జర్వర్‌లు విధుల పట్ల నిబద్ధతతో పనిచేయాలని జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకుడు వసం త్‌కుమార్ అన్నారు. బుధవారం ఐడీవోసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మైక్రోఅబ్జర్వర్‌లు పోలింగ్ రోజు చేపట్టే విధి విధా నాలపై జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతితో కలిసి పాల్గొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీని వాసులు,డీఎ ర్‌వో వెంకట్‌రెడ్డి, అధికారులు నాగేంద్రం, లక్ష్మణ్, నరేశ్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికీ ఆబా కార్డు

గద్వాలటౌన్, నవంబర్ 22 : ప్రతిఒక్కరికీ ఆ యుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు ఇచ్చి అవగా హన కల్పిం చాలని ఇంచార్జి డీఎంహెచ్‌వో డాక్టర్ శశికళ అన్నారు. డీఎంహెచ్‌ఓ కార్యాల యంలో బుధవారం ఆబా కార్డులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బయో మెట్రిక్ విధానంతో ఆబాకార్డులు ఇవ్వాలని సూచిం చారు. కార్య క్రమంలో డిప్యూటి డిఎం హెచ్‌ఓ సిద్దప్ప, రామాంజనేయలు,శ్యామ్‌సుందర్, మక్సూద్, సంధ్యా రాణి, అక్కమ్మ పాల్గొన్నారు.